# డెస్క్ జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాం

- బస్ పాస్ లతో సహా ఇతర అన్ని సంక్షేమ పథకాలు వారికి వర్తింపజేయిస్తాం
- అవాస్తవాలతో కొందరు తప్పుద్రోవ పట్టిస్తున్నారు
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ




8లో



ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
సోమవారం 29-12-2025 | పేజీలు: 16



## ఘనంగా వీర్ బాల్ దివస్

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** నిర్మల్ గురుద్వార్ ఆధ్వర్యంలో ఈరోజు వీర్ బాల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రా%శీ%నాథ్ ప్రసంగిస్తూ దేశంలో మొగలాయిలు దండయాత్ర చేస్తూ ముఖ్యంగా ఔరంగాజేబు హిందువుల మీద విచక్షణ రహితంగా అత్యాచారాలు చేస్తూ గుళ్ళు గోపురాలను కులుస్తూ హిందువులను నరకడం ప్రారంభించడం జరిగింది. హిందూ ధర్మ రక్షణకై ఆరోజు సిక్కుల పదవ గురువు గురు గోవింద్ సింగ్ ఔరంగజేబుకు మొగులాయిలకు వ్యతిరేకంగా పోరాడుతున్న సందర్భంలో గురుగోవింద్ సింగ్ ను మత%శీ% మారిస్తే మొత్తం సిక్కులు మతం మారతారని భావించిన ఔరంగాజేబ్ అతన్ని బంధించే ప్రయత్నం చేయడంతో అతను దొరకకపోవడంతో అతని పిల్లలైనటువంటి జోరవర్ సింగ్ పతే సింగ్ లను తీసుకువచ్చి మీ తండ్రికి బదులు మీరు మతం మారుమని అడిగితే వాళ్ళు ఒప్పుకోక పోవడంతో మా తండ్రి మాదిరిగానే మేము కూడా ధర్మరక్షణకు పాటుపడుతామని చెప్పడంతో వాళ్ళిద్దరినీ అమృత్సర్లో ప్రజల ముందు సజీవంగా గోడ నిర్మించి హతమార్చడం జరుగుతుంది బిజెపి దేశవ్యాప్తంగా వీర్ బాల్ దివసును పార్టీ పరంగా నిర్వహించి వారికి నివాళులు అర్పించడం జరుగుతుంది. అంతేకాకుండా కర్తార్పూర్ సాహెబ్ కారిడార్ను వందల కోట్ల రూపాయలతో నిర్మించి సిక్కుల కోసం పాకిస్తాన్లో ఉన్న గురుద్వారాలను సందర్శించే విధంగా మోడీ ప్రభుత్వం కృషి చేయడం జరిగింది. పంజాబ్ లో ఉన్న సిక్కు పవిత్ర స్థలాలన్నిటిని పర్యాటక కేంద్రాలుగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి తీర్చిదిద్దడం జరుగుతున్నది. దేశంలో గురుద్వారాలన్నిటిలో వంట సామాగ్రికి జీఎస్టీని తగ్గించి సిక్కులను ఆదుకోవడం జరుగుతున్నది. సిక్కులు హిందువులు వేరు కాకుండా అందరూ ధర్మా రక్షణ కోసం పాటుపడాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురుద్వారా అధ్యక్షులు గురుదీప్ సింగ్ భాటియా పరంజిత్ సింగ్, బిజెపి సీనియర్ నాయకులు అయ్యన్న గారి భూమయ్య,ఆడెపు సుధాకర్,తోట సత్యనారాయణ,రచ్చ మల్లేష్, పట్టణ అధ్యక్షుడు కార్తీక్, ప్రధాన కార్యదర్శి శ్రావన్,సిక్కు సోదరులు పాల్గొనడం జరిగింది



# సైబర్ నేరాలపై అవగాహనతోనే చైతన్యం సాధ్యం

### సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్క రికి అవగాహన తప్పనిసరి

- సైబర్ నేరగాళ్లు. మోసగిస్తున్న తీరూ తెలుసుకుంటూ, అప్రమ త్తతతో ఉండాలి
- సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కి సంప్రదించాలి
- ఏఐ వీడియో మెసేజెస్, జాబ్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, ఈ కామర్స్ ఫ్రాడ్, కస్టమర్ కేర్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ఇలాంటివి చా లామనీ లో ఉన్న సైబర్ నేరా లు
- ఈవారం సైబర్ క్రైమ్ లో 20 ఫిర్యాదులు నమోదు అయ్యా యి
- ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనది: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు వివిధ నూతన పద్ధతులలో ప్ర జలను మోసగిస్తున్న సందర్భా లలో ప్రజలకు అవగాహన అ ప్రమత్త తప్పనిసరిగా ఉండాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. ఆది వారం పోలీసు ముఖ్య కార్యా లయం నుండి ఒక ప్రకటన వి డుదల చేస్తూ, ప్రజలు ఆర్థిక సై బర్ నేరాలకు మోసపోయిన వెంటనే సైబర్ హెల్ప్ లైన్ నెం బర్ 1930 లేదా జాతీయ సైబ ర్ క్రైమ్ వెబ్సైట్ లో ఫిర్యాదు లను నమోదు చేయాలని తెలి పారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని మోస పోయిన వెంటనే గ్రహించి ఫి ర్యాదు చేసిన యెడల, మోస పోయిన డబ్బు ఎక్కువ శాతం తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నా యని తెలిపారు.



9లో

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి వెయ్యి కోట్లు కేటాయించాలి

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రానికి చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 2026%-%27 రాష్ట్ర బడ్జెట్లో రూ. 1,000 కోట్లు కేటాయించాలని తెలంగాణ గల్ఫ్ వలస కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రానికి చెందిన సుమారు 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ తదితర దేశాల్లో పనిచేస్తూ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా వారి సంక్షేమానికి బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు లేవని సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి. టీపీసీసీ అధ్యక్షుల, ఎమ్మెల్సీ బి. మహేష్ గౌడ్, మంత్రి వాకిటి శ్రీహరి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీలు తక్కల్లపెల్లి రవీందర్ రావు, ఎల్. రమణ, బీజేపీ ఎమ్మెల్యేలు కె. వెంకటరమణ రెడ్డి, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి లను ఆదివారం గల్ఫ్ సంఘాల ప్రతినిధులు కలిసి వినతి పత్రాలు

మిగతా 11లో



# 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారతావనిలో దేశ సంపదను ఒకరి సొంతం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

కలవేన శంకర్,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు




మంచిర్యాల, 28, డిసెంబర్ ( ప్రజా జ్యోతి): 78 సంవత్సరాల స్వాతంత్ర్య భారతావనిలో ప్రస్తుతం కేంద్రంలో ఉన్న ప్రభుత్వం దేశ సంపదను ఒకరి సొంతం చేస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ విమర్శించారు.సిపిఐ మంచిర్యాల జిల్లా సమితి సమావేశం సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దాగం మల్లేష్ అధ్యక్షతన ఆదివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ పాల్గొని మాట్లాడుతూ,సిపిఐ వందేళ్ళ ఉత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లాలో జనవరి 3 నుండి 9 వరకు ప్రచార జాత ను విజయవంతం చేయాలని, కోరారు. అదేవిధంగా జనవరి 10 న రామకృష్ణాపూర్ లో ప్రదర్శన ,బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 18 న ఖమ్మం లో 100 సంవత్సరాల శత జయంతి వేడుకల ముగింపు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.78 సంవత్సరాల స్వాతంత్ర్య భారతావనిలో దేశ భక్తులమని చెపుతూ ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఈ దేశ సంపదలను ఒకరి సొంతము చేస్తుందని, కార్మిక వర్గానికి ఉన్న హక్కులను కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్పొరేట్ సంస్థల కు అనుకూలంగా చట్టాలు రూపొందించారన్నారు. ఈ నిర్ణయాలు కార్మిక వర్గానికి తీవ్ర నష్టదాయకమైనవని, ఈ దేశంలో ఎర్రజెండా పార్టీల మధ్య చీలికలు గాని పార్లమెంట్లో రాజ్యసభలో ఎర్రజెండా పార్టీ ల నాయకత్వం లేకపోవటం మతతత్వ రాజకీయాలకు, కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా మారాయన్నారు. దేశం లో వామపక్ష ఐక్యత కోసం పునరాలోచించుకోవాలి అని తెలిపారు.ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ూఎశ్రీవ దాసు,రేగుంట చంద్రశేఖర్, ఇప్పకాయల లింగయ్య, జోగుల మల్లయ్య, దాగం మల్లేష్, మిట్టపల్లి శ్రీనివాస్, లింగం రవి, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, దుర్గరాజు, వనం సత్యనారాయణ,,ఆడెపు రాజమొగిలి,కొండూ బాణేష్,బొంతల లక్ష్మీనారాయణ, దేవి పోచన్న,దొడ్డిపట్ల రవీందర్ లు పాల్గొన్నారు.



## కాగజ్ నగర్‌లో ఎరువుల దుకాణాలపై మండల వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీలు

కాగజునగర్ టౌన్,డిసెంబర్ 27 (ప్రజా జ్యోతి): కాగజ్ నగర్ మండలంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని రికార్డులు, బిల్ బుక్స్‌ను పరిశీలించి డీలర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు.రబీ సీజన్ నేపథ్యంలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ప్రభుత్వం త్వరలో యూరియా యాప్‌ను జిల్లాలో అమలు చేయనున్న నేపథ్యంలో, డీలర్లు అందరూ యాప్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అలాగే నిల్వలో ఉన్న ఎరువుల వివరాలను రైతులకు స్పష్టంగా కనిపించేలా బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు. యూరియా యాప్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ తెలిపారు.

# మందమర్రిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి మోక్షం ఎప్పుడు?



నిరాధరణకు గురవుతున్న సంజయ్ గాంధీ విగ్రహం ... పట్టించుకోని స్థానిక నాయకులుమం

చిర్యాల ప్రతినిధి డిసెంబర్ 28 ప్రజా జ్యోతి : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దయనీయంగా మారింది. దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తనయుడు, కాంగ్రెస్ యువ నాయకత్వానికి ప్రతీక అయిన దివంగత సంజయ్ గాంధీ మొండెంతో ఉన్న విగ్రహం నేడు నిరాధరణకు గురవుతోంది. పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్నా, ఇప్పటికీ మందమర్రిలో కాంగ్రెస్ పార్టీకి స్వంత కార్యాలయం లేకపోవడం రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.పట్టణ నడిబొడ్డున మార్కెట్ సెంటర్‌లో ఐదు దశాబ్దాల క్రితమే కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు పది గుంటల స్థలం ఉంది. ఆ స్థలంలో పార్టీ కార్యాలయం నిర్మించాల్సి ఉండగా, అప్పటి నుంచి నేటివరకు నిర్మాణం జరగకపోవడం వల్ల స్థలం కబ్జాలకు గురైంది. ఒకప్పుడు పది గుంటలుగా ఉన్న భూమి నేడు నాలుగు గుంటలకే పరిమితమైంది. మిగతా భూమి ఎలా మాయమైందన్న ప్రశ్నలకు స్థానిక కాంగ్రెస్ నాయకుల వద్ద సమాధానం లేదు.ఈ స్థలాన్ని పూర్తిగా కోల్పోకుండా ఉండేందుకు అప్పట్లో కాంగ్రెస్ నాయకులు దివంగత సంజయ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కానీ నేడు అదే విగ్రహం అవమానానికి గురవుతోంది. మార్కెట్‌కు వచ్చే పాదాచారులు, వ్యాపారస్తులు ఆ స్థలాన్ని మూత్ర విసర్జన స్థలంగా మార్చేశారు. రాత్రివేళల్లో ఆ ప్రదేశం మందుబాబులకు అడ్డాగా మారుతోంది. ఇది చూసినా, తెలిసినా స్థానిక కాంగ్రెస్ నాయకులు మాత్రం మౌన ప్రేక్షకులుగా మిగిలిపోయారు.అత్యంత దారుణమైన విషయం ఏమిటంటే, సంజయ్ గాంధీ విగ్రహం తల ధ్వంసం చేయబడినా, దీనిపై పార్టీ నాయకులు, కార్యకర్తలు స్పందించకపోవడం. ఒక జాతీయ నాయకుడి విగ్రహానికి జరిగిన అవమానాన్ని కూడా పట్టించుకోని పరిస్థితి కాంగ్రెస్ పార్టీ అంతర్గత నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, పాలన రెండేళ్లు ఘనంగా కొనసాగుతోందని నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా, సొంత పార్టీ కార్యాలయం నిర్మించుకునే స్థితిలో కూడా మందమర్రి కాంగ్రెస్ లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కార్యాలయం లేకపోవడంతో నాయకులు, కార్యకర్తలు చెట్ల కింద, రోడ్ల పక్కన సమావేశాలు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇప్పటికైనా జిల్లా, రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ నాయకులు స్పందించి, కబ్జాలకు గురవుతున్న పార్టీ స్థలాన్ని కాపాడి, సంజయ్ గాంధీ విగ్రహానికి గౌరవం కల్పించి, మందమర్రిలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ నిర్మాణానికి చర్యలు తీసుకుంటారా?లేదా చరిత్ర, త్యాగాలు, నాయకుల స్మృతులన్నీ నిర్లక్ష్యానికి గురవుతూనే ఉంటాయా?అన్న ప్రశ్నలు ప్రజల్లో ముమ్మరంగా వినిపిస్తున్నాయి.

## గ్రామ సమస్యల పై సింగరేణి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

జైపూర్:డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి): గ్రామంలో ఉన్న సమస్యలపై సింగరేణి అధికారులు ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడీ చిరంజీవి, డీజీఎం ఖాన్ కలిసి పెగడపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిశీలించారు.పెగడపల్లి గ్రామ సర్పంచ్ రామగిరి రామన్న తో కలిసి అధికారులు గ్రామంలో ఉన్న ముఖ్య ప్రదేశాలను సందర్శించి గ్రామ పెద్దలతో మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను త్వరితగతిన చేపడతామని, గ్రామంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.గ్రామాభివృద్ధి అంశాలపై సర్పంచ్, గ్రామ పెద్దలతో విస్తృతంగా చర్చించగా,ముఖ్యంగా శివాలయం సమీపంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం,ఆర్ఓ ప్లాంట్ మరమ్మతులు, చెరువు సమీపంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు, స్మశాన వాటిక వద్ద తాగునీటి సదుపాయం కల్పన వంటి అంశాలపై చర్చించారు.దానితో పాటు అంబేద్కర్ విగ్రహం వద్ద కమాన్ నిర్మాణం,బస్ స్టాండ్ ఏర్పాటు, చిన్న గేట్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సోలార్ లైట్ల ఏర్పాటు, ఎస్సీ కాలనీలో వీధి స్తంభాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై అధికారులతో గ్రామస్తులు మాట్లాడారు,ఈ సందర్భంగా సింగరేణి అధికారులు సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు.



# బొగ్గు పెన్షన్ దారులకు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించడానికి 2026 జనవరి నెలాఖరు వరకు అవకాశం కల్పించాలి

**మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం**



**మంచిర్యాల, 28,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులకు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించడానికి 2026 జనవరి నెలాఖరు వరకు అవకాశం కల్పించాలని సీఎంపిఎఫ్ కమిషనర్ కు మరియు సింగరేణి సంక్షేమ అధికారులకు మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడు రాళ్ళబండి రాజన్న, ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య లు ఆదివారం విజ్ఞప్తి చేశారు . లేకుంటే 2026 ఫిబ్రవరి నెల నుంచి 10,490 మందికి కోల్ మైన్స్ పెన్షన్ నిలిచిపోయే అవకాశం ఉన్నదని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గోదావరిఖ సీఎంపిఎఫ్ కమిషనర్ కు, అలాగే సింగరేణి పర్సనల్ డిపార్ట్మెంట్ సంక్షేమ అధికారులకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం తమరికి తెలియజేసే విజ్ఞప్తి ఏమనగా, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు కోల్ మైన్స్ పెన్షన్ ప్రతినెల పొందేందుకు ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ పత్రాలను సీఎంపిఎఫ్ కు సమర్పించే జీవన్ ప్రమాణ పత్రాలు నవంబర్ 2025లో ఆన్లైన్ ద్వారా ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేని వారు చాలామంది ఉన్నారని తెలిపారు. సింగరేణి విశ్రాంత ఉద్యోగులు వివిధ జిల్లాలోని మారుమూల పల్లెల్లో గ్రామాల్లో నివసిస్తున్నారని , గతంలో సింగరేణిలో పనిచేసి పదవి విరమణ పొందిన వారు చాలామంది నిరక్ష రాశులుగా కావడం, రిటైర్డ్ అయిన తర్వాత చాలామంది అనారోగ్య బారిన పడడం, వారి కుటుంబ సభ్యులు సైతం వారి పనుల్లో పడి లైఫ్ సర్టిఫికెట్స్ తీసుకోకపోవడం, సర్టిఫికెట్స్ తీసుకోవాలని గుర్తు రాకపోవడం తదితర సమస్యలతో జీవన్ ప్రమాణ పత్రాలు తీసుకోకపోవడం జరిగినదనే విషయాన్ని మనవి చేస్తున్నామన్నారు. అదేవిధంగా మారుమూల పల్లెల్లో ఇంటర్నెట్ కేంద్రాల్లో అవగాహన లేక ఆర్గనైజేషన్, పేయింగ్ అథారిటీ, బ్యాంకు ఖాతా, పెన్షన్ పేమెంట్ ఆర్డర్ సరిగా పూరించక పోవడంతో తప్పులు దొర్లి గోలేటి, బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్, మంచిర్యాల, శ్రీరాంపూర్, గోదావరిఖని, భూపాలపల్లి వరకు ఉన్న సింగరేణి విశ్రాంత కార్మికులు సుమారుగా విశ్వాసనీయ వర్గాల ద్వారా తెలిసిన సమాచారం మేరకు 10,490 మంది సింగరేణి రిటైర్మెంట్ కార్మికులు జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ పత్రాలు సమర్పించలేదనే విషయం తమరికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కావున సీఎంపిఎఫ్ కమిషనర్ జీవన్ ప్రమాణ్ పత్రాలు సమర్పించని 10,490 మంది బొగ్గు పెన్షన్ దారులకు 2026 జనవరి చివరి వరకు మరొక అవకాశం ఇవ్వాలని కోరారు . లేనియెడల 10,490 మంది సింగరేణి విశ్రాంత బొగ్గు పెన్షన్ దారులకు 2026 ఫిబ్రవరి నెల నుండి వచ్చే కోల్ మైన్స్ పెన్షన్ నిలిచిపోయి విశ్రాంత ఉద్యోగులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు .పెన్షన్ దారులు కూడా ఈ నెలలో కోల్ మైన్స్ పెన్షన్ దారులు నవంబర్ 2025లో జీవన్ ప్రమాణ లైఫ్ సర్టిఫికెట్ పత్రాలు సీఎంపీఎఫ్కు సమర్పించని వారు వెంటనే మీకు అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాలలో లైవ్ సర్టిఫికెట్ ద్వారా జీవన్ ప్రమాణ పత్రాలు తీసుకోగలరని లేనియెడల 2026 ఫిబ్రవరి నెల నుండి మీకు వచ్చే పెన్షన్ నిలిచిపోతదని తెలియజేస్తున్నమన్నారు .తమ వినతి పత్రాన్ని సింగరేణి డైరెక్టర్ (పా)కు, గోదావరిఖ సీఎంపిఎఫ్ కమిషనర్కు ఫ్యాక్స్ ద్వారా వినతి పత్రాలను సమర్పించామన్నారు .



మట్టి లారీల రాకపోకలతో గ్రామంలో ఆందోళనదుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

**జైపూర్: డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** మట్టి లారీలు రాకపోకలతో గ్రామంలో ప్రజలు ఆందోళన చేపట్టారు, జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం మట్టిని తరలిస్తున్న లారీల వేగవంతమైన రాకపోకలతో బెజ్జల గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. అధిక లోడుతో, నియంత్రణ లేకుండా వెళ్తున్న లారీలు ఊరంతా దుమ్ముతో ఇళ్లలోకి చేరిన దుమ్ము కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలకు గురవుతున్నారని గ్రామస్తులు వాపోయారు.గత కొన్ని రోజులుగా రోడ్లపై నీళ్లు చల్లకపోవడం వల్ల దుమ్ము మరింత తీవ్రతగా మారిందని, పంటలు వరి నారు, పత్తి, కంది నష్టపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బెజ్జల దళితవాడ నుంచి ప్రధాన రహదారికి వెళ్లే మార్గం లారీ రాకపోకలతో గుంతలమయమై ప్రమాదకరంగా మారిందని కూడా వారు పేర్కొన్నారు.

# యువతకు క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి ప్రారంభం



**జైపూర్: డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** జైపూర్ మండలం మిట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం, సర్పంచ్ కామెర మనోహర్ సొంత ఖర్చుతో యువత క్రికెట్ గ్రౌండ్ అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ట్రాక్టర్ సహాయంతో ప్రారంభించిన కార్యక్రమం ద్వారా గ్రామ యువతకు క్రీడా సౌకర్యాలు అందించడమే లక్ష్యం అన్నారు.ఈ సందర్భంగాసర్పంచ్ మాట్లాడుతూ యువతను క్రీడలు చదువు ఉద్యోగ అవకాశాల పట్ల ప్రోత్సహించడం ద్వారా వారిని మంచి మార్గంలో మల్లించవచ్చు. మిట్టపల్లి గ్రామ క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేయడం ద్వారా రేపు జరిగే పోలీస్ ఉద్యోగాల నియామకాల ప్రాక్టీస్ కోసం ఇతర గ్రామాలకు వెళ్లనవసరం ఉండదు. ఇదే విధంగా నిరుద్యోగ యువతకు ఫిజికల్ ఫిట్నెస్ అభ్యాసానికి సహాయం జరుగుతుందని అన్నారు.క్రీడా ప్రాంగణంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ, అలాగే యువత మరియు మహిళల కోసం క్రీడా పోటీల ఏర్పాటు చేయనుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజశేఖర్, గోగు గట్టయ్య, రాజిత-శ్రీనివాస్, వార్డు సభ్యులు అక్కపెల్లి సునీల్ కుమార్, దుర్గం లింగయ్య, యువత సభ్యులు రాజేష్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన 252 జీవోను ఉపసంహరించాలి

**జర్నలిస్టుల హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోము**

**ముల్కల్ల రాజేంద్రప్రసాద్ బిఎస్పి పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుమం**



**చిర్యాల, 28,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 252 ను వెంటనే ఉపసంహరించుకోవాలని, జర్నలిస్టుల హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకోమని, బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు .అయన ఆదివారం మాట్లాడుతూ, జీవో నెంబర్ 252 ను ఉపసంహరించి జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ ఇవ్వాలని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా అంటూ విభజించి పాలించే విధానం మంచిది కాదని హెచ్చరించారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి ప్రజలకు ప్రభుత్వం మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులకు అక్రిడేషన్ అనేది గుర్తింపు మాత్రమే కాదని వృత్తి బాధ్యత స్వేచ్ఛ గౌరవానికి సంబంధించిందన్నారు, జర్నలిస్టులను ఇబ్బంది పెట్టే ఎటువంటి నిర్ణయాన్ని అయినా బహుజన్ సమాజ్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. జీవో నెంబర్ 252 ను ఉపసంహరించి జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు..

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సాంస్కృతిక సమాఖ్య సమావేశం

**శివానందల హరి, కవితా పద్మాకరము రెండు కావ్యాల ఆవిష్కరణ**

**మంచిర్యాల, 28,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సాంస్కృతిక సమాఖ్య సమావేశం మంచిర్యాలలోని సాయి చెందిన మినీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగింది. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కాకరాల పద్మాకర్ రచించిన శివానందల హరి, కవితా పద్మాకరము రెండు కావ్యాలను ఈ సమావేశం లో ఆవిష్కరించారు . సాహితీ సంరక్షణ సమితి డిసెంబర్ మాస రెండవ సమావేశం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఎం వి పట్వర్ధన్ అధ్యక్షతన జరిగింది. జిల్లా సాహితీ సంరక్షణ సమితి సమావేశం లో శతావధాని మాదేపల్లి పట్వర్ధన్ మాట్లడుతూ సమితి సభ్యుల సేవలను కొనియాడారు. కవుల కవితను క్రోడీకరించి



పుస్తకం గా రూపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో సమితి అధ్యక్షులు వామన్ రావు, ప్రముఖ తబలా విద్వాంసులు జక్కేపల్లి ముత్తన్న, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కే. వీ. ఎం.ప్రకాష్ రావు ,భుజంగ రావు ,నోముల సుందర శేఖర్ , బ్రహ్మయ్య చర్యా,సుదాంశ్ పాల్గొన్నారు .

## సెల్ ఫోన్ అప్పగింత

**వాంకిడి,డిసెంబర్ 28(ప్రజాజ్యోతి ) :** వాంకిడి మండలం హనుమాన్ టెంపుల్ ఏరియా కు చెందిన కృష్ణ వివో మొబైల్ వాంకిడి మార్కెట్ ఏరియాలో పోవడం వల్ల వాంకిడి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయగా పోలీసు వారు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి బాధితుడి కి అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా వాంకిడి దుర్గం ఎస్ ఐ మహేందర్ మాట్లాడుతూ మొబైల్ పోయిన లేదా దొంగిలించబడిన ప్రతి ఒక్కరూ కూడా త్వరగా స్పందించి సి ఇ ఐ ఆర్ పోర్టల్ నందు ఫిర్యాదు నమోదు చేస్తే మొబైల్ ట్రేస్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది తెలియజేశారు. ఈ మొబైల్స్ ట్రేస్ చేయుటలో ప్రతిభ కనబర్చిన పోలీస్ కానిస్టేబుల్ నయీమ్ అభినందించినారు



## మురళీధర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతి:** వాంకిడి మండల కేంద్రానికి చెందిన రామగిరి మురళీధర్ పెద్దకర్మ కార్యక్రమానికి వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నూలే నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మురళీధర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం గుర్నూలే నారాయణ మాట్లాడుతూ, మురళీధర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. మురళీధర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు దీపక్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మురళీధర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం సాంప్రదాయ పద్ధతుల్లో శాంతియుతంగా ముగిసిందిఈ కార్యక్రమనీకీ మండోకర్ దాదాజీ జైరాం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద మృతురాలికి ఆర్థిక సహాయం చేసిన డబ్బా గ్రామ నూతన పాలకవర్గం.



**చింతలమానేపల్లి:డిసెంబర్ 28,(ప్రజాజ్యోతి)ప్రతినిధి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామపంచాయితీ పరిధిలోని డబ్బా క్రాస్ రోడ్ (ధరంపల్లి) గ్రామంలో ఇటివలే మృతిచెందిన లెండుగురె నానక్క దినకర్మ ఖర్చుల కోసం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు డబ్బా గ్రామపంచాయితీ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సంతోష్ డోంగ్రి 1500/- రూపాయలు, ఉపసర్పంచ్,టాకిరె మౌనిక వరప్రసాద్ 1000/- రూపాయలు ,1వ వార్డు సభ్యుడు అంగోల్ల చిలుకయ్య 500/ రూపాయలు ఆర్థిక సహాయం చేసి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో కన్నెపల్లి సర్పంచ్ తనయుడు మోర్లె పాండురంగ్ ,ఆడెపల్లి ఉప సర్పంచ్,అతికం మహేష్ గౌడ్, నాయకులు జుమిడి సాగర్, బొగ్గుల సంతోష్ ఎస్.ఆర్.ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ గ్రామ పెద్దలు గొడ్సె లక్మణ్ గౌడ్ గుర్లె పోషన్న,వడయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్యక్రమం చేపట్టిన పెంబి సర్పంచ్ మల్లెపల్లి స్వామి



**ఖానాపూర్( పెంబి) డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ):** పెంబి మండల కేంద్రంలోని కొత్తగూడా మంచినీటి బావి పరిసర ప్రాంతాల్లో పరిశుద్ధ కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి ఆదివారం చేపట్టారు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ స్వామి సమస్య మీది పరిష్కారం మాది అనే కార్యక్రమంలో భాగంగాత్రాగు నీటి బావి చుట్టూ గల చెత్త చెదారం చెట్లను తొలగించి శుభ్ర పరిచామన్నారు ఎమ్మెల్యే బొజ్జపటేల్ సహకారాలతో పెంబి మండల కేంద్ర అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామని సత్యనారాయణ అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పరిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రజల ఆకాంక్షను చూసి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది

**మంచిర్యాల జిల్లా మాజీ డిసిసి జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ**

**జిల్లా కేంద్రం లో ఘనంగా అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక**



**మంచిర్యాల, 28,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రజల ఆకాంక్షను చూసి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని మంచిర్యాల జిల్లా మాజీ డిసిసి జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్సాగర్ రావు అన్నారు. అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు గారి ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు నివాసం వద్ద మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ, నాడు స్వాతంత్ర ఉద్యమం కోసం ఈ పతాకం పనిచేసిందని, స్వాతంత్రియాన్ని తెచ్చుకోవడం జరిగిందని అన్నారు నాటి బ్రిటిష్ పాలనలో ఏ రాజకీయ పార్టీ కూడా స్తాపించే అవకాశశం లేదని అన్నారు .బలగంగాధర్ తిలక్ ,గాంధీజీ , నెహ్రూ లాంటి ఎంతో మంది ఉద్యమాలు చేశారని అన్నారు .దేశ ప్రజలందరు ఒక్కటై బ్రిటిష్ వారిని తరిమి కొట్టారని అన్నారు. భారత‘ దేశంలో ప్రతి ఉద్యమంలో కూడా ప్రజలందరికి ఉపగోగా పడే పార్టీ ఎద్నతే కాంగ్రెస్ పార్టీ మాత్రేమే కనిపిస్తుందని అన్నారు .నేడు ఉన్న కొన్ని రాజకీయ పార్టీలు నాటి స్వాతంత్ర ఉద్యమం లో వారి పాత్ర లేకపోయినా నాడు ఈ జండా పట్టిన నాయకులను నేడు వారికి అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేయడం శోచనీయమని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నదన్నారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళా నాయకురాలకు , కార్యకర్తలకు ముందుగా అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు., ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పర్తే నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

## వరి కుప్ప దగ్ధం, 30క్వింటల్ ధాన్యం నష్టం

**కుటుంబ కలహాలేకారణం.కౌటాల సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ వెల్లడి..**




**చింతలమానేపల్లి:డిసెంబర్ 28,(ప్రజాజ్యోతి)ప్రతినిధి:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ పోలీస్ స్టేషన్లో సి,ఐసంతోష్ కుమార్ పత్రికా సమావేశం నిర్వహింహించారు, అనంతరం వారు మాట్లాడుతూ బెజ్జూర్ మండల పరిధిలో జరిగిన వరికుప్ప దహనం ఘటనను బెజ్జూర్ పోలీసులు అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని శాస్త్రీయంగా దర్యాప్తు నిర్వహించి, నిందితులను గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాథోడ్ సుధాకర్ (తండ్రి, )ఉత్తమ్, వయస్సు: 37 సంవత్సరాలు, కులం:ఎస్టీ లంబాడ, వృత్తి: వ్యవసాయం/ సెంట్రింగ్ పని, నివాసం: వీకర్ సెక్షన్ కాలనీ, జైనూర్ గ్రామం, మండలం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఇతనికి సహకరించినవారు రాథోడ్ ఆకాష్ (ఉట్నూర్) నునావత్ వినయ్ కుమార్ (ఉట్నూర్) గా గుర్తించారు. కుటుంబ వివాదాల కారణంగా కక్ష్య పెంచుకున్న ప్రధాన నిందితుడు, తన స్నేహితులతో కలిసి ముందస్తు పథకం ప్రకారం నేరానికి పాల్పడ్డాడు. 2025డిసెంబర్ 6 న హైదరాబాద్ నుండి కాగజ్‌నగర్‌కు చేరుకొని, అక్కడ నుంచి, తన ఇద్దరు స్నేహితులతో కలిసి మద్యం సేవించి, అందుగులగూడ (ఊటుపల్లి) గ్రామ శివారులో ఉన్న పొలంలో కుప్పగా పెట్టిన వరికుప్పకు సాయంత్రం సుమారు 6.45 గంటల సమయంలో అగ్గిపెట్టతో నిప్పంటించాడు. నేరం అనంతరం ముగ్గురు మోటార్ సైకిల్‌పై అక్కడి నుంచి పరారయ్యారు.సంఘటన తర్వాత నిందితుడు తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, టవర్ లోకేషన్, కాల్ డీటెయిల్ రికార్డులు (సీడీర్స్), సాంకేతిక ఆధారాలు, సాక్షుల సమాచారం ఆధారంగా అతని ఆచూకీని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుంచి నేరానికి సంబంధించిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, కేసులో మరింత లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు.ప్రజా ఆస్తులకు నష్టం కలిగించే ఇటువంటి నేరాలపై కఠిన చర్యలు తప్పవని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ఈ సమావేశం లో బెజ్జూర్ ఎస్సైసర్తాజ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్లో చేరిన పాతల్లాపూర్ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి



**ఖానాపూర్ డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ గ్రామంలో ఇటీవల గెలిచిన సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఖానాపూర్ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులువెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆదివారం ఊట్లూరులోని క్యాంప్ కార్యాలయంలో ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షులు దొనికెని దయానంద్ పాత ఎల్లాపూర్ నాయకులు వీరేశం తదితరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు తను ఇండిపెండెంట్గా గెలిచానని అభివృద్ధి కోసం అధికార పార్టీలో చేరితే బాగుంటుందని గ్రామస్తుల కోరిక మేరకు పార్టీలో చేరినట్లు తెలిపారు గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మండల శ్రేణులతో పాటు ఎమ్మెల్యే కృషి చేస్తానని హామీ ఇవ్వడం సంతోషకరంగా ఉందని సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి అన్నారు

# తుమ్మలగూడ,గ్రామ పంచాయతీ కార్యాలయం శిథిలావస్థ





- పలు మార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని....
- గ్రామస్తుల ఆవేదన..నూతన జీపీ భవనం మంజూరు చెయాలనీ,.. గ్రామస్తుల వేడుకొలు.

**చింతలమానేపల్లి:డిసెంబర్ 28,(ప్రజాజ్యోతి).:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా,బెజ్జూర్ మండలం తుమ్మలగూడ గ్రామస్తులు,ప్రజాజ్యోతి రిపోర్టర్ లింగయ్యను ఆశ్రయించి మాట్లాడుతూ జీపీ భవనం శిథిలా వస్థలో ఉందని ఎప్పుడు ఎం ప్రమాదం జరుగుతుందో,తెలియని పరిస్థితి ఉందని, పలు సంక్షేమ పథకాలు, సమస్యలు, తెలియ జేయుటకు జీపీ కి వచ్చే గ్రామస్తులు బిక్కు బిక్కు మంటూ భయందోళనలోవస్తూ ఉన్నారని, వర్షాలు పడితే బిల్డింగ్ పూర్తిగా నీళ్లుఊరుస్తుందని, జీపీ లో ఉన్న సామాను లు తడుస్తూ ముద్దవుతున్నాయని, మండలం అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, ఈ బిల్డింగ్ నిర్మాణం చేసి దాదాపు 30సంవత్సరలు అవుతుందని,గతంలో ఈ బిల్డింగ్ స్కూల్ కు సంబంధించిందని, 2019లో జీపీ లు గా మార్చినప్పుడు జీపీ కి కేటాయించిరాని,పూర్తిగా చెడిపోయి పూర్తిగా పగిలి సిమెంట్ పెళ్ళాలు రాలుతున్నాయని, ప్రమాదాలు జరిగే సందర్భాలు ఉన్నాయని, జరుగక ముందే ప్రమాదాల నుండి కాపాడి నూతన బిల్డింగ్ నిర్మాణము చెపట్టాలనితుమ్మలగూడ గ్రామస్తులు వేడుకొంటున్నారు.

# జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ మరియు ఇన్స్ ఫెయిర్ కార్యక్రమం



నిర్వహణ ఏర్పాట్లపై కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం




**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** నిర్మల్ రూరల్ మండలం కొండాపూర్ లోని సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో 29, 30 తేదీలలో నిర్వహించు జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ మరియు ఇన్స్ ఫెయిర్ కార్యక్రమం ఏర్పాట్ల పై గౌరవ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్న కార్యక్రమ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఏర్పాట్లను పరిశీలించి సమీక్షించారు. అందరూ బాధ్యతగా సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ కార్యక్రమం యొక్క కమిటీలు మరియు వారి బాధ్యతలు కార్యక్రమం నిర్వహణ కోసం వసతుల ఏర్పాట్లు, కార్యక్రమ నిర్వహణ విధి విధానాలు తెలియజేశారు.

# పార్టీ కోసం పనిచేసే వారికే బాధ్యతలు : ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 28 ప్రజా జ్యోతికుమురంభీమ్ :** ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఆదివారం ఆసిఫాబాద్‌లో జిల్లా కార్యవర్గ విస్తరణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అధ్యక్షతన జరగగా, జిల్లా అబ్జర్వర్, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు డా. రియాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీర శ్యాంనాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. జిల్లా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, కోశాధికారి, అధికార ప్రతినిధులు తదితర కీలక పదవుల భర్తీకి సంబంధించి పార్టీ శ్రేణుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా డా. రియాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణంలో కార్యకర్తలే నిజమైన బలమని పేర్కొన్నారు. పార్టీ పట్ల నిబద్ధత, అనుభవం, ప్రజాసేవ దృక్పథం కలిగిన వారిని గుర్తించి బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడమే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల బాధ్యత అని అన్నారు. వ్యక్తుల కోసం కాదు, పార్టీ కోసం పనిచేసే వారికే కార్యవర్గంలో స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. సామాజిక సమతుల్యతను పాటిస్తూ సీనియర్ నాయకులతో పాటు యువత, మహిళలకు సముచిత ప్రాధాన్యత ఇస్తూ కొత్త జిల్లా కార్యవర్గాన్ని రూపొందిస్తామని వెల్లడించారు. ఈ సమావేశానికి జిల్లా, మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# నిర్మల్ నూతన ఏఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన పత్తిపాక సాయికిరణ్



**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా నూతన ఏఎస్పీ గా పత్తిపాక సాయికిరణ్ ఈ నెల 25 వ తేది రోజున అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ డీపీవో కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించిన నూతన ఏఎస్పీ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.

# రాంపూర్ రోడ్డును బాగు చేయండి

**ఎంపీకి వినతి స్పందించిన ఎంపీ గోడం నగేష్ తొందరగా పనులు చేపట్టాలని ఆదేశం**



**సిరికొండ, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి):** సిరికొండ నుంచి రాంపూర్ వెళ్లే రహదారి పూర్తిగా మారిందని వెంటనే ఆ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. నూతన రోడ్డు మంజూరైనప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని దీంతో రోడ్డు ఉతకల మయంగా మారి నడవడానికి కూడా తీవ్ర ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు పేర్కొన్నారు ఈ మేరకు ఆదివారం అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడెం నగేష్ కు ఆదిలాబాద్ లోని తన నివాసంలో ఒక వినతి పత్రం సమర్పించారు. సిరికొండ నుండి రాంపూర్ గ్రామానికి వెళ్ళే తారు రోడ్డు పూర్తిగా గుంతల మయం కావ డం వల్ల అత్యవసర పరిస్థితుల్లో కనీసం అంబులె న్స్, బైక్ లాంటి వాహనాలు రా వడానికి కు చాలా ఇబ్బంది ప డుతున్నారని, ప్రజలు చాలా అవస్థలకు గురవుతున్నారని వివరించారు. దీంతో ఎంపీ గోడం నగేష్ వెంటనే స్పందించి కాంట్రాక్టర్ తో మాట్లాడారు. నూతనంగా తారు రోడ్డు మం జూరైన పనులు ఎందుకు చేప ట్టడం లేదని కాంట్రాక్టర్లు నిలదీ శారు. దీంతో కాంట్రాక్టర్ త్వర లో పనులు ప్రారంభిస్తామనీ ఎంపీ తో చెప్పారు. పనులు త్వరగా వేగవంతంగా ప్రారం భించేలా చర్యలు తీసుకుం టానని హామీ ఇచ్చారు.

# దుప్పట్ల పంపిణీ చేసిన మాజీ ఉప సర్పంచ్ దొడ్ల రాము

**సోన్, డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):** సోన్ మండల కేంద్రంలో దుప్పట్లు పంపిణీ చేసిన మాజీ ఉపసర్పంచ్ దొడ్ల రాము,ఈ కార్యక్రమంలో స్వాములు నర్సయ్య గురు స్వామి, రామస్వామి,శీను స్వామి, పోశెట్టి స్వామి,గుడి పూజారి శివ పంతులు పాల్గొన్నారు.



# సాధన సంకల్పంతో ఉద్యోగం సాధ్యమే

-బోథ్, ఎస్సై శ్రీ సాయి

**బోథ్, డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని వాగ్దేవి డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా మాక్ టెస్ట్ కువిశేష స్పందన లభించినట్లుగా కళాశాల యాజమాన్యం పేర్కొన్నారు. అలాగే ఈ మాక్ టెస్ట్ కువివిధ జిల్లాల నుండి వందల సంఖ్యలో విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై శ్రీ సాయి హాజరయ్యారు. అనంతరం ఎస్సై శ్రీ సాయి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉద్యోగాన్ని సాధించవచ్చు అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని తెలిపారు. విజయాలు వాటంతట అవే వస్తాయని పేర్కొన్నారు. మాక్ టెస్ట్ లో విజయం సాధించిన ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన సిహెచ్ లక్ష్మన్ కు మొదటి బహుమతిగా 8వేల ను రాంనగర్ కు చెందిన రాందాస్ నకు రెండో బహుమతిగా ఐదువేలు ను అందజేశారు. తదానంతరం మోటివేషనల్ స్పీకర్ చౌహన్ కృష్ణ విద్యార్థుల ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు సమయానుసారంగా నిర్దిష్ట ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ జై సింగ్ మాట్లాడుతూ ఎస్ ఎస్ సి జి డి అగ్నివీర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల ఫిజికల్ ఫిట్నెస్ పరంగా విజయం ఏ విధంగా సాధించాలనే సూచనలను అందించారు. ఈ క్రమంలోనే పోటీ పరీక్షల నిపుణులైన



రమణ గౌడ్, అల్లం సాయికృష్ణాలు విద్యార్థులు ఏ ఏ పుస్తకాలను చదవాలి ఏ విధంగా పరీక్షకు సమయాన్ని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తు లో ఎటువంటి ఉద్యోగాలు సాధించవచ్చు వాటి అర్హతలు వాటిలో ఎలా విజయం సాధించాలి అనే విషయాలను తెలియజేశారు. అంతకుముందు కళాశాల కరస్పాండెంట్ ఈ రాజశేఖర్ మాట్లాడుతూ వాగ్దేవి కళాశాల లో 2005 నుండి విద్యను అభ్యసించిన ఎందరో మంది విద్యార్థులు ఉన్నత స్థానాలలో ఉన్నారని నేడు డిఫెన్స్ అకాడమీ ప్రారంభించి మరెందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు ముందుకు వచ్చామని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆర్ శ్రీనివాస్ మేనేజ్మెంట్ సభ్యులు రాజు యాదవ్ కే పోశెట్టి సి ప్రవీణ్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయి



**విద్యార్థుల సమస్యల పరి ష్కారానికి అఖిలపక్షం విద్యార్థి సం ఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబు ల్ సమావేశం**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి) :** ద్యార్థుల భవిష్యత్తును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అఖిలపక్షం వి ద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఆదివారం స్థానిక ఎస్టీయు భవన్ లో విద్యార్థి అఖిలపక్ష సంఘాల ఆధ్వర్యం లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్య అభి వృద్ధి అంశాలపై చర్చించారు. విద్యార్థులు సైతం సమావేశం లో పాల్గొని వారి అభిప్రాయాలను తెలియజేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా పర్యటనకు కేం ద్రం మంత్రులు వచ్చిపోతున్నా రే తప్ప ఎలాంటి హామీలకు పరిష్కా మార్గం చూపలేక పో తున్నారని వాపోయారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యా ర్థులకు స్థానికంగా ఉన్నతమై న విద్యను అందించే దిశగా కృషి చేయడం జరిగినప్పటి కిని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, బిఎస్సి నర్సింగ్ కాలే జ్ కోసం 50 ఎకరాల భూమి గుర్తించి నప్పటికీ మరో 50 ఎకరాలు ప్రైవేట్ వ్యక్తుల ఆధీ నంలో ఉన్నపటికీ స్థానిక ప్రజా ప్రతినిధులు దానిపై దృష్టి సారించక పోవడం సిగ్గుచేటు అన్నారు. పనులు ముందుకు సాగపోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే విద్యార్థుల సమస్యల ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లడంలో విఫల మవుత ్నారన్నారు. ఇంద్రవెల్లి లో యూనివర్సిటీ కళాశాల ఏర్పాటు అంటూ ఎలాంటి పనులు, సర్వేలు గానీ పనులు చేపట్టకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇకనైనా విద్యార్థుల ఉన్నత చ దువుల కోసం కేంద్ర రాష్ట్ర ప్ర భుత్వాలు ముందుకు రావాల ని డిమాండ్ చేశారు. లేని యె డల ఆందోళన కార్యక్రమాలతో పాటు నిరసన కార్యక్రమాలను చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిలదీస్తామన్నారు. తక్షణం విద్యార్థులకు దూర భారాన్ని తగ్గిస్తూ స్థానికంగా ఏర్పాటు కావలసిన పలు కళా శాలలను త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులో నే ఉన్నతమైన విద్యతో ఉద్యోగాలు అందేలా చర్యలు చేపట్టా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఆదివాసీ విద్యార్థి సంఘ రాష్ట్ర నాయకులు పూసం సచిన్, అన్నామోలా కిర ణ్, బిఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు బుట్టి శివ, పిడిఎస్ యు నాయకులు గణేష్, అర్పుత్, స మీబాయ్,శ్రీపాద సీను,వాగ్మారే ప్రశాంత్, రాగు రాజేష్ తదిత రులు పాల్గొన్నారు.





# మస్కాపూర్ లో కాంగ్రెస్ శ్రేనుల నిరసన

**ఖానాపూర్ రూరల్ డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలం మస్కాపూర్ మస్కాపూర్ గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మారుస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో కు నిరసనగా గాంధీ విగ్రహంవద్ద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది ఆదివారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న గాంధీ పేరును తొలగించడం అన్యాయం అన్నారు రాబోయే రోజుల్లో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తేసే ధోరణి కొనసాగుతుంది ం40 శాతం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని చెప్పడంపై బీజేపీ కుట్రకు దర్శనంఅన్నారు గాంధీ పేరును తొలగించిన ఉపాధి హామీ పని ఆపేసిన ఊరుకునేది లేదని బిజెపి మోసాలను ఎండగడుతూ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొనికెని లక్ష్మి కాంగ్రెస్ నాయకులు శంకర్ బి నర్సయ్య బి రాజు ఉషన్న అశోక్ ఎస్ కె నజీర్ జహీర్ గణేష్ ఎస్ కె శారీఫ్ షకీల్ షమీం ఆశన్న షఫీ గొల్ల వెంకట్ రాములు అజీమ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

# పుస్తక పఠనం వల్ల వ్యక్తిలో విలువలు పెరుగుతాయి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి):** ప్రతిరోజు పుస్తక పఠనం వల్ల వ్యక్తిలో విలువలు మరింత పెరుగుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు.మరో గ్రంథాలయ ఉద్యమంలో భా గంగా ఆదివారం స్థానిక గాంధీ పార్క్ లో బాలల గ్రంథాల యా న్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల వ్యక్తి లో విలువ లు పెరుగుతాయని, తద్వార విలువలు గల సమాజం ఎదుగుతుందన్నారు. వ్యక్తి నిర్మాణ మే దేశ నిర్మాణమని అన్నారు. రైసింగ్ 2047, వికసిత్ భారత్ లక్ష్యాలు నెరవేరాలన్న పుస్తక మే దోహదం చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థి, గాంధీజీ, అబ్దుల్ కలాం, అంబేద్కర్ లు రచించి న పుస్తకాలు చదవాలని పేర్కొ న్నారు. అదే మాదిరిగా ప్రతి పాఠశాలలో పిల్లలచేత లైబ్రరీ పీరియడ్ లో పుస్తకాలు చది వించాలని కోరారు. త్వరలో పార్కులో కలాభవన్ నిర్మాణం చెప్పట్టి, పార్కులో శాశ్వతంగా లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ లైబ్రరీ ఏర్పాటు కు పుస్తకాలు అందించిన బ్రేడ్ సంస్థకు, అదే మాదిరిగా ఈ కా ర్యక్రమ నిర్వాహకులను అభి నందించారు. చెకుముకి జిల్లా కన్వీనర్ బెదుద్కర సంతోష్, 100 పిల్లల పుస్తకాలను ఈ లైబ్రరీకి అందించారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ కలెక్టర్ రా జేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్రా,డివైఎస్ ఓ జక్కుల శ్రీ నివాస్, బ్రేడ్ సంస్థ ప్రతినిధి లింగయ్య, ప్రముఖ రచయిత లు మురళీధర్, సామల రాజ వర్ధన్, ఉదారి నారాయణ, ఏ లీయా, చిందం ఆశన్న, చెకు ముకి కన్వీనర్ బెదుద్కర సంతోష్ కుమార్, జన విజ్ఞాన వే దిక అద్యక్షులు ఉమాకాంత్, మరో గ్రంథాలయ ఉద్యమ కమిటీ సభ్యులు, ఉపాధ్యా యులు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## దిలావార్‌పూర్ లో మంచి నీటి బోర్ల మరమ్మతులు పూర్తి

**సర్పంచ్ చింతల మల్లేష్**

**ఖానాపూర్ డిసెంబర్ 28(ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని దిలావార్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బద్ది పోచమ్మ ఆలయం, తొపాటు ఎస్సీ కాలనీ భోక్కల గుట్ట ప్రాంతాల్లోని త్రాగునీటి బోర్లను మరమ్మతులు చేయించినట్లు సర్పంచ్ చింతల మల్లేష్, ఉపసర్పంచ్ ఒరగంటి రాజేశ్వర్ చొరవతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు గ్రామ ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తరాదన్నారు గ్రామంలోని సమస్యలను తన సమస్యలుగానే భావించి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని చింతల మల్లేష్ అన్నారు గ్రామపంచాయతీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అలాగే గ్రామపంచాయతీలోని వార్డు సభ్యులందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పనిచేస్తానని సర్పంచ్ చింతల మల్లేష్ తెలిపారు.

## ఓడ్ కుల సంఘం ఆధ్వర్యంలో సత్కారాలు

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా గుర్తింపు పొందిన ఓడ్ కుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు కొత్తగా ఉద్యోగాలు పొందిన వారికి శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన 70 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఓడి కులానికి గుర్తింపు రావడం వెనుక ఎంతో కృషి ఉందని అన్నారు. సెప్టెంబర్ 9, 2020 న బీసీ -ఏ జాబితాలో చేర్చడం జరిగిందని అప్పటినుండి మొదటిసారి వచ్చిన స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్తో పదిమంది వార్డు సభ్యులు ఇద్దరు ఉప సర్పంచ్ లు గెలవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో ఉద్యోగులు పొందిన వారిని సైతం టీఎన్జీవోస్ లో బాధ్యతను సైతం అప్పజెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సంచార జాతి అయినటువంటి తమ ఓడ్ కులానికి విద్య ఉద్యోగ మరియు రాజకీయంగా ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. అల్పసంఖ్యాకులుగా ఉన్న తమ కులాలకు భవిష్యత్తులో గ్రామపంచాయతీ మండల పరిషత్ లలో కో ఆప్షన్ నెంబర్ అవకాశాలను ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. 70 సంవత్సరాల తర్వాత కుల గుర్తింపును పొందిన 17 కులాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అనంతరం 56 మందికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామ్ కిషన్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్, ఉపాధ్యక్షులు సాలుకే శంకర్, గణేష్, పవర్ ప్రకాష్, సంతోష్ మోహితే ,జాదవ్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపు ఓ కుట్ర

**ఏఎంసి చైర్మన్ సత్యవతి కోటేశ్వర్**

**ఇచ్చోడ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నిరసన**

**ఇచ్చోడ, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి) :** ఇచ్చోడ మండలం కేంద్రంలోని అంబెద్కర్ గారి చౌక్ వద్ద కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు కల్లెం నా రాయణ రెడ్డి ఆధ్వర్యంలో కేం ద్ర, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ముం దుగా బాబా సాహెబ్ అంబేద్క ర్, కొమురం భీం విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం గాంధీ చిత్ర పటాలతో నిరసన తెలిపా రు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ సత్యవతి కోటేశ్వర్ మా ట్లాడుతూ ఎన్నో ఉద్యమాల ఫలితంగా అత్యంత ప్రతిష్టా త్మకంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఉపాధి హామీ పథకా న్ని నీరు గార్చేందుకు బీజేపీ ప్ర భుత్వం కుట్ర చేస్తుంది అని అ న్నారు. ఉపాధి హామీ పథకం అమలు బాధ్యతల నుంచి కేం ద్రం పక్కకు జరగాలని కుట్ర చే స్తుందని పేదలకు, గ్రామీణ ప్రాంత కూలీలకు ఎంతో భరో సాగా ఉన్న ఈ పథకాన్ని నీరు గార్చాలని బీజేపీ కుట్ర చేస్తుం దని, నల్లధనం తీసుకొచ్చి దే శం లోని ప్రతి వ్యక్తి అకౌంట్లో 15 లక్షల రూపాయలు ఇస్తా ను అని చెప్పిన మోడీ ఇచ్చిన హామీలు నిలబెట్టు కోకుండా దేశ సంపదను అంబానీ, అదా నికి దోచిపెడుతున్నారని ఆరోపించారు. గ్రామంలోని పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకం లాంటి పథకాల ను దెబ్బతీస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు మేశ్రం దేవరా వు, షేక్ యూసుఫ్, కాల రవి, నర్వడే గణపతి, ఏఎంసి వైస్ చైర్మన్ చవాన్ శేషారావు, బోథ్ నియోజవర్గ మైనార్టీ చైర్మన్ మొహమ్మద్ ముస్తఫా, ఉప సర్పంచ్‌లు షేక్ అజీమ్, సుల్తా న్, పంజాబ్ రావు, విష్ణు, ఆత్మ డైరెక్టర్ లు గౌస్, కదం శివ, ఇచ్చోడ మండల మైనార్టీ చైర్మ న్ షేక్ రషీద్, ఇచ్చోడ మండల ఎస్సీ సెల్ చైర్మన్ గోవర్ధన్, ఏ ఎంసి డైరెక్టర్ దూదేరాం, మాజీ ఉప సర్పంచ్ షేక్ మహబూబ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ కదం శి వాజీ, సీనియర్ నాయకులు షఫీ అహ్మద్,మాజీ సర్పంచ్ షేక్ షబ్బీర్, సీనియర్ నాయ కులు మునేశ్వర్ కోటేష్, మధు కర్, మజీద్ ఖాన్, షేక్ సాదిక్, యూత్ నాయకులు సయ్యద్, నూర్షత్, నడికుంట ఆశన్న, వెంకట్ రెడ్డి,భూతి లక్ష్మణ్, బొజ్జ రవి, షేక్ వహీద్, షేక్ జ హీర్, సంగెం రమేష్, మేస్రంరెడ్డి, పాల్గొన్నారు.



## ఉచిత కంప్యూటర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి)** ఉచిత కంప్యూటర్ శిక్షణను యువత సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు నిచ్చారు. జిల్లా లోని నిరుద్యోగ యువతకు ఉ పాధి అవకాశాలు కల్పించే ల క్ష్యంతో, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టా స్క్) ఆధ్వర్యంలో ఉచిత కం ప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఆదివారం ఒక ప్రక టనలో తెలిపారు. నైపుణ్యం తో కూడిన యువతను తీర్చిది ద్దడం, వారికి మెరుగైన భవి ష్యత్తును అందించడమే ఈ కా ర్యక్రమం ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ శిక్ష ణలో సి, జావా,ఫతోన్, హాత్మ ల్, సివిఎస్ ఎస్, ఎచ్ టి ఎం ఎల్, సి ఎస్ ఎస్ విత్ జావా స్క్రిప్ట్,డిబి ఎం ఎస్, ఫుల్ స్టా క్ డెవలప్మెంట్, ఆప్టిట్యూడ్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ వంటి కీలకమైన కోర్సులను ఉచి తం గా అందిస్తారని తెలిపారు. ఎం పికైన అభ్యర్థులకు 30 రోజుల పాటు ఇంటెన్సివ్ శిక్షణ ఇవ్వ బడుతుందని అన్నారు. శిక్షణ పూర్తయిన వెంటనే ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించి, అభ్యర్థు ల కు ఉద్యోగావకాశాలు కల్పించ డం జరుగుతుందన్నారు. ఈ ఉచిత శిక్షణలో ఈ నెల 31 వ రకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని కలెక్టర్ పిలుపునిచ్చా రు. రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థు లు క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి లేదా%https://shorturl. st/skmTS% లింక్ ద్వారా వెం టనే నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఇతర వివరాలకు టాస్క్ ప్రాంతీయ కేంద్రం, టి టి డి సి, సెల్- 9502786438 ను సంప్రదించాలని కోరారు.



## విద్యార్థులు సెలవుల్లోనే క్రీడ పోటీలు నిర్వహించి విద్యా పాటు క్రీడల్లో రాణించాలి

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి**

**ఖానాపూర్ (పెంబి ) డిసెంబర్ 28( ప్రజాజ్యోతి) :** విద్యార్థులు పెద్దతోపాటు క్రీడల్లో రాణించాలని అయితే బోధనకు భంగం కలగకుండా పాఠశాల సెలవుల్లోనే క్రీడా పోటీలు నిర్వహించుకోవాలని ఖానాపూర్ శాసనసభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెడ్మ బొజ్జుపటేల్ అన్నారు ఆదివారం సాయంత్రం పెంబి గిరిజన మండలంలోని రామ్ నగర్ లో జరుగుతున్న కబడ్డీ క్రీడ పోటీ ముగింపు కార్యక్రమాలకు ఆదివారం సాయంత్రం అసెంబ్లీ సమావేశాలకు హైదరాబాద్ వెళ్లే సందర్భంలో క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు కుటుంబంతో సహ కబడ్డీ పోటీల్లో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు గెలుపు ఓటమిలో సమంగా తీసుకొని విద్యకు ప్రాధాన్యత ఇచ్చినట్టే క్రీడలకు సైతం ప్రార్థన కల్పించి జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో విద్యార్థులు ఎదగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పెంబి మండల పార్టీ అధ్యక్షులు స్వప్నల్ రెడ్డి సర్పంచ్ స్వామి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల శంకర్ క్రీడాకారులు నిర్వాహకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న వి ద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభి నందనలు**



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి):** సాంకేతిక పరిజ్ఞానాన్ని అంది పుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎ దగాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా విద్యార్థులకు సూచించా రు. ఈ నెల 8, 9 తేదీల్లో హైద రాబాద్‌లో నిర్వహించిన ప్రతి ష్టాత్మక గ్లోబల్ సమ్మిట్ లో మ హాత్మ జ్యోతి బాపూలే (ఎంజె పి) విద్యాలయం విద్యార్థులు వైష్ణవి, రానుష రూపొందించిన మల్టీపర్పస్ అగ్రికల్చరల్ మెషి న్ ప్రాజెక్టును ప్రదర్శించిన సం దర్భంగా, ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వారి ని శాలువాలతో సన్మానించా రు. ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ విద్యార్థులతో మాట్లాడు తూ అంతర్జాతీయ స్థాయి స దస్సుల్లో పాల్గొనడం విద్యార్థు ల భవిష్యత్‌కు ఎంతో ఉప యోగకరమని, ఇలాంటి అవ కాశాలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. జాతీ య స్థాయి ఇన్ స్పైర్ అవార్డు 2023%-%24కు మల్టీపర్పస్ అగ్రి కల్చరల్ మెషిన్ ఎంపిక కావ డం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఒకే యంత్రంతో పలు వ్యవసాయ పనులు చే యగలిగే విధంగా ఈ ప్రాజెక్టు ను రూపకల్పన చేయడం ప్ర శంసనీయమని, రైతులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సదస్సులో వారు నే ర్చుకున్న అంశాలు, పొందిన అ నుభవాలను కలెక్టర్ ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. చదు వుతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించి భ విష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థుల కు ఆకాంక్షించారు. జిల్లా తర ఫున వెళ్లిన విద్యార్థులు సమ్మి ట్ లో చురుకుగా పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు, పాఠశాల యాజమాన్యం, సంబంధిత శాఖల సహకారం అభినందనీయమని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో శిక్షణ క లెక్టర్ సలోని చబ్రా, మహాత్మ జ్యోతి బాపూలే విద్యాలయం ప్రిన్సిపాల్ కీర్తి, ఉపాధ్యాయు లు సుజాత, నీతి అయోగ్ ప్రో గ్రామ్ అధికారి రాహుల్ తదిత రులు పాల్గొన్నారు.

# డెస్క్ జర్నలిస్టులందరికీ పూర్తిస్థాయిలో న్యాయం చేస్తాం

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 70 ఏళ్లుగా పాటుపడుతున్న తమ సంఘం డెస్క్ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, బస్ పాస్ లతో సహా అన్ని సంక్షేమ పథకాలను వారికి వర్తింపజేసేందుకు తాము ప్రభుత్వంతో చర్చించి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారు. డెస్క్ జర్నలిస్టులను ఇతర జర్నలిస్టులను తాము వేరుగా చూడడం లేదని, వారికి కూడా బస్ పాస్ లతో సహా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని తప్పకుండా వర్తింప చేయిస్తామని అన్నారు.ఆదివారం బషీర్ బాగ్ లోని యూనియన్ కార్యాలయంలో జరిగిన (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ముఖ్యుల సమావేశానంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, రాష్ట్ర నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత 10 ఏళ్ల కాలంలో డెస్క్ జర్నలిస్టులకు కొంతమందికి మాత్రమే అక్రిడేషన్ కార్డులు ఇచ్చారని, కానీ ఇప్పుడు తాము డెస్క్ లో పనిచేసే జర్నలిస్టులందరికీ మీడియా కార్డులు అందించేం దుకు కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జర్నలిస్టులకు ఇచ్చిన అక్రిడేషన్ కార్డులు ఎంతవరకు పని చేశాయో, దానికి కారణం ఎవరన్నది ప్రతి జర్నలిస్ట్ కు తెలుసునన్నారు. జర్నలిస్టులను తీవ్ర నిర్లక్ష్యం చేసిన గత ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న సంఘాలే నేడు జర్నలిస్టులకు మేలు జరుగుతోందంటే ఓర్చుకోలేకనే రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే పోరాటం చేసే ఏ సంస్థలకైనా, ఏ సంఘాల కైనా టియుడబ్ల్యూజే మద్దతు ఉంటుందని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డులు అందేలా చేయడమే టియుడబ్ల్యూజే ప్రధాన ధ్యేయం అన్నారు. 1996 సంవత్సరానికి ముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 3 వేల అక్రిడేషన్ కార్డులు మాత్రమే ఉండేవని, అప్పటి తమ సంఘం ప్రభుత్వంతో కొట్లాడి గ్రామీణ విలేకరులందరికీ మండలాల వారీగా అక్రెడిటేషన్లు ఇప్పించిన చరిత్ర తమకు ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా 23 వేల అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చామని గొప్పలు చెబుకుంటున్న మిత్రులు, పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అదే సంఖ్యలో అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చారన్న విషయాన్ని మర్చిపోతున్నారని గుర్తు చేశారు.



కార్డుల సంఖ్య ముఖ్యం కాదని, ఆ కార్డులతో ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసారో, వాటి కోసం ఎన్ని ఉద్యమాలు చేసారో చెబితే బాగుంటుందన్నారు. 252 జీవో తెచ్చి జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని విమర్శించడం సరైంది కాదన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో ఏడుగురు ప్రముఖులైన పాత్రికేయులతో కమిటీ ఏర్పాటై, ఐదారుసార్లు సమావేశమై మార్గదర్శకాలు రూపొందించిన విషయం గగ్గోలు చేస్తున్న మిత్రులకు తెలియదా అని విరాహత్ ప్రశ్నించారు. సమాచార శాఖ కమిషనర్ తో పాటు ఆంధ్రజ్యోతి మాజీ సంపాదకులు కే.శ్రీనివాస్, ది హిందూ పత్రిక పొలిటికల్ ఎడిటర్ రవికాంత్ రెడ్డి, వి6 వెలుగు పత్రిక సీఈవో రవి, సియాసత్ ఎడిటర్ ఆమెర్ అలీ ఖాన్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకుడు కె.ఎన్.హరి తదితరులతో వేసిన కమిటీ రూపొందించిన నిబంధనల మేరకే 252 జీవో వచ్చిందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల నియమ నిబంధనలు రూపొందిం చేందుకు సీనియర్ సంపాదకులు రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ సూచించిన సిఫార్సులను అప్పటి మీడియా అకాడమీ చైర్మన్ ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. రామచంద్ర మూర్తి కమిటీ సిఫార్సులకు భిన్నంగా తీసుకువచ్చిన 239 జీవో తో జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుంటే అప్పటి మీడియా అకాడమీ చైర్మన్, ఆయన సంఘం ఎందుకు నోరెత్తలేదన్నారు. ఆ జీవోతో చిన్న మధ్య తరహా పత్రికలకు, ఉర్దూ పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దాదాపు 4500అక్రెడిటేషన్ కార్డులు తొగించబడ్డాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పోరాటాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో, తెలంగాణకు చెందిన యాజమాన్యాలు స్థాపించిన రెండు ప్రధాన పత్రికలకు అక్రెడిటేషన్లను అడ్డుకున్నది ప్రస్తుతం ఆందోళన చేస్తున్న సంఘమేనని విరాహత్ ఆరోపించారు.



# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అసెంబ్లీలో చర్చిస్తా

**ఖానాపూర్ (పెంబి) డిసెంబర్ 28 (ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా లో ఖానాపూర్ గిరిజన రిజర్వుడు నియోజకవర్గమని ఇక్కడ గిరిజన అడవి బిడ్డల సమస్యలు అనేకం ఉన్నాయని వీటిని అసెంబ్లీలో చర్చించి గిరిజన గ్రామాల అభివృద్ధికి పాటు పడదామని ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ అన్నారు తండా లతోపాటు ఆదివాసి గూడాలకు రహదారి విద్యుత్తు ఇందిరమ్మ గృహాలు మంచినీటి సౌకర్యాలు కల్పించడానికి ప్రత్యేక నిధులతో పాటు అటవీ శాఖ ఆటంక పరుస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేల చర్యలు తీసుకుంటామని అన్నారు ఆదివారం సాయంత్రం పెంబి గిరిజన మండలంలోని రాంనగర్ కోసగుట్ట యాపాలగూడ గ్రామపంచాయతీలు సందర్శించి నియోజకవర్గ సొంత 40 లక్షల నిధులతో రహదారి సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు గతంలో హామీ ఇచ్చిన విధంగా దొంతి వాగు కు గ్రామాల ప్రజలు కాలినడకన వెళ్లేందుకు 15 కోట్ల రూపాయలు వెచ్చించి ఐరన్ బ్రిడ్జి నిర్మిస్తామని గతంలో జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న సీతక్క నిధుల కేటాయింపుకు కృషి చేసిందని దాంతో పాటు ప్రస్తుతం ఉన్న జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు సైతం ఖానాపూర్ ప్రాంత నియోజకవర్గపై గిరిజనుల స్థితిగతులపై పూర్తి అవగాహన కలిగి అభివృద్ధి కాక్షిస్తున్న దృశ్య నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గల ఆదివాసి గ్రామ గూడల్లోనూ గిరిజన తండాల్లోనూ విద్యా వైద్య రహదారి తో పాటు త్రాగునీరు సాగినీరు సౌకర్యాలు కల్పించి వాళ్లు ఉండడానికి ఇల్లు నిర్మించి తీర్థమని అవసరమైతే మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు అదనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా మంజూరు చేయించి, అటవీ శాఖలు అడ్డగించకుండాచర్యలు తి సుకుంటామని గిరిజన ప్రజలకు ఆ గ్రామాల సర్పంచులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి పుప్పాల శంకర్ సర్పంచ్ స్వామి తదితరులు పాల్గొన్నారు

# పుస్తక పఠనంతోనే విజ్ఞాన వికాసం

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి):** సామాజిక మాధ్యమాలకు పరి మితం కాకుండా పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందిం చుకొని సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపు ని చ్చారు. మరో గ్రంథాలయ ఉ ద్యమంలో భాగంగా ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని గాం ధీ పార్క్‌లో ఏర్పాటు చేసిన ప్ర త్యేక కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం పార్క్‌లో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి పుస్తక పఠనం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్త కా లు మనిషికి నిజమైన నేస్తాలు. అవి ప్రపంచాన్ని పరిచయం చే యడమే కాక వ్యక్తిత్వ వికాసా నికి దోహదపడతాయన్నారు. ప్రస్తుత జీవనశైలిలో పుస్తక ప ఠనానికి దూరమవుతున్న తరు ణంలో ఆ అలవాటును తిరిగి పెంపొందించడమే మరో గ్రంథా లయ ఉద్యమం లక్ష్యం అని అ న్నారు. పార్కులు కేవలం వా కింగ్, వ్యాయామానికి మాత్ర మే కాకుండా విజ్ఞాన కేంద్రాలు గా చర్చా వేదికలుగా మారాల నే ఉద్దేశంతోనే పార్క్ గ్రంథాల యాన్ని అందుబాటులోకి తీసు కువచ్చామని తెలిపారు. ప్రతి ఆదివారం కుటుంబంతో కలిసి పార్కుకు వచ్చి ప్రకృతి ఒడిలో పుస్తక పఠనం చేయాలని నగర వాసులను కోరారు.సెల్‌ఫోన్‌ల నుంచి పిల్లలను దూరంగా ఉం చి చదవడం, రాయడం, పుస్త క పఠనం వంటి అంశాలపై దృ ష్టి సారించాలన్నారు. అక్ష రా స్యత పెరగడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి విజన్%-%2047 'రైజింగ్ తెలంగాణ' సాధ్యమ వుతుందని పేర్కొన్నారు.పార్క్ గ్రంథాలయానికి అవసరమైన ఫర్నిచర్, పుస్తకాలు, మ్యాగ జై న్స్ ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని, త్వరలో అందుబాటులోకి వస్తాయని తె లిపారు. అలాగే నార్నూర్, గా దిగూడ ప్రాంతాల్లో పబ్లిక్ రీడిం గ్ రూమ్‌లు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఇలాంటి ప్రశాంత వాతావర ణం ఎంతో ఉపయోగపడు తుందని అన్నారు.

# జర్నలిస్టులపై ఇంత చిన్న చూప నిర్వీరామంగా కొనసాగుతున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష

**ఆరు రోజులు అవుతున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పష్టత లేదు**



**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆరవ రోజు కు చేరుకున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష ప్రారంభించి నేటికీ ఆరు రోజులు గడుస్తున్న ప్రభుత్వం నుండి గాని అధికారుల నుండి గాని ఎలాంటి హామీ లభించక పోవడం శోచనీయం. ప్రతినిత్యం ప్రజల సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషిచేసే పాత్రికేయులకు కనీస హక్కులను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది. ఈ దీక్ష శిబిరానికి పలు సంఘాల వాళ్ళు వచ్చి వారి మద్దతును తెలపడం జరిగింది అందులో భాగంగా నిర్మల్ జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గుణవంతురావు జోషి మాట్లాడుతూ కొన్నేళ్లుగా కలాన్ని ఆయుధంగా చేసుకొని ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తున్న పాత్రికేయులు నేడు తమకే న్యాయం చేయాలంటూ ఉద్యమ బాట పట్టడం చాలా బాధాకర విషయం అని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసంధానకర్తగా ఉన్న పాత్రికేయులు ప్రజల సమస్యలే వారి సమస్యలుగా భావించి వారికి న్యాయం చేసే వరకు అహర్నిశలు కృషి చేసిన పాత్రికేయుడికి ఇటువంటి పరిస్థితి రావడం సిగ్గుపడాల్సిన విషయం అని అన్నారు.చాలీచాలని వేతనాలతో జీవనం కొనసాగిస్తూ వృత్తి బాధ్యతలతో నిరంతరం ప్రజా సేవ చేస్తున్నప్పటికీ ఉండడానికి కనీస గూడు కూడా లేకపోవడం తీవ్ర వేదన కలిగిస్తుందని తెలపడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వము పాత్రికేయుల యొక్క సమస్యలను పరిష్కరించి వారికి ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. వారికి మా పూర్తి మద్దతూ ఉంటదని తెలుపటం జరిగింది.ఈ దీక్షా శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపిన వారు నిర్మల్ జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం,మామడ మండల్ రిపోర్టర్స్,లయన్స్ క్లబ్, కంటి వైద్య నిపుణులు డా. రవి కుమార్,ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్స్,ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సిద్ధార్థ్, బీసీ కుల వృత్తుల సంక్షేమ సంఘం,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం,నిర్మల్ జిల్లా జూనియర్ లెక్చరర్ సంఘం తదితరులు వచ్చి వారి సంఘీభావాన్ని తెలిపారు.

# సైబర్ నేరాలపై అవగాహన తోనే చైతన్యం సాధ్యం

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి) :** సైబర్ నేరగాళ్లు ప్రస్తుత సమాజంలో ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ ల ద్వారా మోసం చేస్తున్న తీరు ప్రబలిందని వాటిపట్ల అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నెరగాళ్లు ఐపిఓ ద్వారా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ చేస్తుంటార ని, నిరుద్యోగులకు ఉద్యోగ అ వకాశాలు కల్పిస్తామని ఫీజులు చెల్లించాలంటూ మో సం చేస్తుంటారని తెలి పారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో థర్డ్ పార్టీ అప్లికేషన్ల ద్వారా ఇన్వెస్ట్మెంట్ చేసి మోసం చేస్తుంటారని. ఆన్లైన్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్లను ఉంచి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సమయంలో ఎలాంటి పత్రాలు లేకుండా తక్కువ రుసుముతో ఎక్కువ డబ్బును లోన్ ద్వారా అందిస్తామంటూ నమ్మబలికి మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈవారం సైబర్ క్రైమ్ నందు 20 ఫిర్యాదులు అందాయని తెలియజేశారు.

**జిల్లాలో నమోదైన పలు కేసుల వివరాలు.**

- టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితునికి ఎస్బిఐ బ్యాంకు తరపున మాట్లాడుతున్నామంటూ కొంత రుసుము చెల్లిస్తే ఐదు లక్షల లోను వస్తుందంటూ బాధితుని వద్దనుండి 16600 మోసం చేయడం జరిగినది.
- టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకరికి మీ షో ద్వారా ఆర్డర్ వచ్చింది డబ్బులు చెల్లించాలి అని 10000 రూపాయలను అక్రమంగా సైబర్ నేరగాళ్లు తస్కరించారు.
- పట్టణంలోని మహిళకు ఏపీకే ఫైల్స్ ద్వారా ఇంస్టాగ్రామ్, డాటా చోరీకి గురై మహిళకు బెదిరించడంతో సైబర్ క్రైమ్ ఫిర్యాదు నమోదు చేసి, పరిష్కారం చేయబడింది.
- పాత 500 రూపాయల నోటుకు లక్ష రూపాయలు చెల్లిస్తానని బాధితుని వద్దనుండి 38వేల రూపాయలను మోసం చేసిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది.
- ఫేస్బుక్ నందు పాత నాణేలకు డబ్బులు చెల్లిస్తానని సైబర్ నేరగాలి పోస్టు నందు ఆకర్షితుడైన బాధితుడు 15 వేల రూపాయలను చెల్లించి మోసపోవడం జరిగింది.

నిన్న మావల్ల పోలీస్ స్టేషన్ నందు చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తానని మోసం చేస్తున్న ఘరానా మోసగాడు సైబర్ నెరగాడు మన దేశవ్యాప్తంగా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర బీహార్లలో 37 కేసులు నమోదు అయి ఉన్న మోసగాన్ని మావల పోలీస్ స్టేషన్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలు అప్రమత్తతో వ్యవహరించాలని ఎలాంటి సమస్యలున్న జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేయాలని తెలిపారు.





# ఓడ్ కుల సంఘం ఆధ్వర్యంలో సత్కారాలు

**సంఘాన్ని బలోపేతం చేయాలి**

**రాష్ట్ర ఓడ్ కుల సంఘం అధ్యక్షులు పవర్ కైలాష్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా గుర్తింపు పొందిన ఓడ్ కుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు కొత్తగా ఉద్యోగాలు పొందిన వారికి శాలువలతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన 70 సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఓడి కులానికి గుర్తింపు రావడం వెనుక ఎంతో కృషి ఉందని అన్నారు. సెప్టెంబర్ 9, 2020 న బీసీ- ఏ జాబితాలో చేర్చడం జరిగిందని అప్పటినుండి మొదటిసారి వచ్చిన స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్తో పదిమంది వార్డు సభ్యులు ఇద్దరు ఉప సర్పంచ్ లు గెలవడం హర్షించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో ఉద్యోగులు పొందిన వారిని సైతం టీఎన్జీవోస్ లో బాధ్యతను సైతం అప్పజెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సంచార జాతి అయినటువంటి తమ ఓడి కులానికి విద్య ఉద్యోగ రాజకీయంగా ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు. అల్పసంఖ్యాకులుగా ఉన్న తమ కులాలకు భవిష్యత్తులో గ్రామపంచాయతీ మండల పరిషత్ లలో కో ఆప్షన్ మెంబెర్ అవకాశాలను ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు.70 సంవత్సరాల తర్వాత కుల గుర్తింపును పొందిన 17 కులాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. అనంతరం 56 మందికి శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రామ్ కిషన్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి జాదవ్ శరత్, ఉపాధ్యక్షులు సాలుకే శంకర్, గణేష్, పవర్ ప్రకాష్, సంతోష్ మోహితే ,జాదవ్ సుభాష్,చవాన్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు సేదించిన పోలీసులు

**సారంగాపూర్, డిసెంబర్ 28,ప్రజా జ్యోతి:** మండలంలోని స్వర్ణ గ్రామానికి చెందిన గేడం కార్తీక్ వయస్సు 16సం వ్యక్తి గురువారం నుండి కనిపించకపోగా అతని కుటుంబ సభ్యులు దరఖాస్తు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.కేసు దర్యాప్తు లో భాగంగా అనుమానం ఉన్న కార్తీక్ మేన బావ అగు పంద్రం గంగప్రసాద్ వయస్సు 21సం అనే వ్యక్తి ని విచారించగా గురువారం రోజు గంగప్రసాద్ మరొక్క మైనర్ బాలుడు కలిసి కార్తీక్ ని తీసుకోని బైక్ పైన లింగాపూర్ తండా వైపు వెళ్లి మద్యం సేవించి తిరిగి స్వర్ణ వైపు వస్తుంటే మార్గమధ్యలో లింగాపూర్ తండా మూలమలుపు వద్ద స్వర్ణ బ్యాక్ వాటర్ కల్వర్ట్ బ్రిడ్జ్ పైన ఆగి కార్తీక్ కు ఈత రాదని విషయం తెలిసి కూడా నీటిలో దిగమని బలవంతంగా కార్తీక్ ను గంగప్రసాద్ మరొక్క మైనర్ బాలుడు తోసివేయగా అతను నీటిలో మునిగి చనిపోయాడనీ ఈ విషయం ఎవరికి చెప్పకుండా దాచిపెట్టారాని తెలిపారు.నిర్మల్ రూరల్ సర్కిల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ గజ ఈత గాళ్ళతో వెతికి పించగా కార్తీక్ మృత దేహం లభ్యమైంది. ఈ విషయంలో నిందితుడు గంగప్రసాద్ ను నిర్మల్ రూరల్ సర్కిల్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం న్యాయస్థానంలో హాజరు పరచమని తెలిపారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవి ర్భావ దినోత్సవం





**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి):** స్వాతంత్రం కోసం జరిగిన పో రాటం లో పాల్గొని స్వాతంత్రం అనంతరం కూడా ప్రజాస్వా మ్య పరిరక్షణ కోసం కృషి చేసి న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పలువురు నాయకులు పేర్కొ న్నారు. భారత జాతీయ కాంగ్రె స్ పార్టీ 141 వ ఆవిర్భావ ది నోత్సవాన్ని ఉమ్మడి ఆది లా బాద్ జిల్లాలో ఆదివారం ఘ నంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయా ల వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాల ను ఆవిష్కరించి మిఠాయిలు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం పాటు పడి అమరులైన నేతలకు పూల మాలలు వేసి ఘనంగా నివా ళులర్పించారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆదిలా బాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకల ను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు నరేష్ జాద వ్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరం చు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మా జీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మా ర్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొ న్నారు. ముందుగా మహాత్మ గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవి ష్కరించా రు. అనంతరం గాంధీ చౌక్ లో మహాత్ముడి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అ ర్పించారు. ఉపాధిహామీ పథ కానికి మహాత్మాగాంధీ పేరు మార్చడాన్ని నిరసిస్తూ ఆందోళ న కార్యక్రమాలు నిర్వహించా రు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న విశిష్ట స్థా నాన్ని, త్యాగాలను గుర్తుచే శా రు. కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకాన్ని రద్దు చేయ డం అన్యాయమని నేతలు పే ర్కొన్నారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జ రుగుతున్న ఈ ఆవిర్భావ దినో త్సవం మరింత ప్ర త్యేకమైనద ని, కార్యకర్తల శ్రమ వల్లే ఈ వి జయం సాధ్యమైందని తెలిపారు.

### బజార్ హత్నూర్ లో.....

ఆదిలాబాద్ జిల్లా బజార్ హ త్నూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపారు. ముందుగా పార్టీ గద్దె వద్ద పూజలు చేసి, టెంకాయలు కొట్టారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు మల్లెపూల నర్సయ్య ఆవిష్క రించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ 1885 లో డిసెంబర్ 28 నాడు ఏర్పడి స్వాతంత్ర సమరంలో ముఖ్య పాత్ర వ హించిందనితెలిపారు. ఈ కా ర్యక్రమం లో కాంగ్రెస్ నాయకు లు ఈ. శివుడు, ముకుంద్ రా వ్, జి. సత్యనారాయణ స్వా మి, ఎస్. గణేష్, కే. విట్టల్, బి. నర్సయ్య, కుంచం గంగాధర్, చట్ల నగేష్, జంగుబాపు, మ్యాకల కిషన్, కీర్తి వెంకటరమణ, సూ ర్యావంశీ పాండురంగ్, పలు వురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### నేరడిగొండలో......

దేశానికి స్వాతంత్ర్యం తీసు కొ చ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేన ని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి న పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయే నని బోథ్ నియోజకవర్గ కాం గ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేంద ర్ పేర్కొన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పా ర్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, నేరడిగొండ మండల పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గ జేందర్ ముఖ్య అతిథిగా పాల్గొ ని మాట్లాడారు. దేశానికి స్వా తంత్ర్యం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వి లువలను కాపాడుతూ సంక్షే మ పథకాలతో ప్రజా ప్రభుత్వా న్ని విజయవంతంగా నడుపు తున్న పార్టీ కాంగ్రెస్ అని అన్నా రు. పేదలు, రైతులు, మహిళ లు, యువత సంక్షేమమే కాంగ్రె స్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశా రు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు.

### సిరికొండ లో.......

సిరికొండ మండలం కేంద్రం లో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోని కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ లో నిరసన ర్యాలీ నిర్వ హించారు అలాగే మండల అ ధ్యక్షులు షేక్ ఇమామ్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ భారత దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ అని స్వాతంత్రం వచ్చిన తర్వాత భారత దేశ అభివృద్ధి లో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమం లోసిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తు, కొండా పూర్ సర్పంచ్ లక్ష్మన్, ఉప స ర్పంచ్ తోకల రాజు, మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, వార్డ్ మెంబెర్స్, షేక్ ఇమామ్, కస్బె రామారావు, ఆన్సరీ ముక్రం, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజా న్, సిరికొండ సిరిసంపదలు గ్రా మ సమాఖ్య చైర్మన్ గొర్బండ్ ప్రకాష్, పిఏసిఎస్ మాజి డైర క్టర్ గొర్ల రాజన్న, మాజీ యూ త్ మండలం అధ్యక్షులు కం చం లక్ష్మన్, రషీద్, జెల్ల భూమ న్న, నర్సియ్య, గంగాధర్, ఎల్ల య్య, కిష్టయ్య, తోకల శ్రీను, శంకర్, రాములు, సంజయ్, తిరుపతి, పోషన్న, భీమన్నా, సంటి పెద్దోడు, మల్లయ్య, శంక ర్, రోహిదాస్, లక్ష్మన్, శేబ్బీర్, జవహర్. జావీద్, సమీర్, పోష న్న, నాగన్న, నివార్తి, మహిళా సుంకిడి అధ్యక్షురాలు రాథోడ్ శ్రీలత కార్యకర్తలు



# గ్రామీణ ప్రాంతాల కూరగాయల వ్యాపారులకు సైతం తప్పని "ఫోన్ పే "చెల్లింపులు.

**ఖానాపూర్ డిసెంబర్ 28( ప్రజా జ్యోతి ) :** లకేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నగదు చెల్లింపుల విధానాలను అరికట్టడంలో భాగంగా ఫోన్ పే గూగుల్ పే ఆన్లైన్ చెలింపులు గ్రామీణ ప్రాంతాలకు సైతం సోకి చివరకు కూరగాయల వ్యాపారులకు సైతం సోకిన ఆన్లైన్ చలింపుల్లో భాగంగా తప్పనిసరి విధానం కావడం వల్ల నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పలు గ్రామాల నుంచి రైతులు పండించిన కూరగాయల్ని మండల కేంద్రంలో ఉదయాన్నే ఒకచోట మార్కెట్ గా చేరి విక్రయించుకోవడం అనాదిగా జరుగుతుంది. అయితే ఫోన్ పే గూగుల్ పే ఆన్లైన్ చెల్లింపుల విధానం మెల్లమెల్లగా అలవాటైన గ్రామీణ ప్రాంతాల్లోని కూరగాయలతో పాటు దపాన్ షాప్ కిరాణా బుట్ పాలిష్ తో పాటు చివరకు అర్చించే వ్యక్తులు సైతం ఫోన్ పేను వాడడం గమనార్హం.కేవలం దనిక వర్గాలే అధునాతనమైన షాపింగ్ మాల్ లలో బడాబడా వ్యాపార సంస్థల్లో స్టార్ హొటల్ తో సహా మండల ప్రాంతాల్లోనే జరుగుతున్న ఫోన్పే విధానం రాను రాను 90 శాతానికి చేరి గ్రామీణ ప్రజల్లో అవగాహన కలుగుతుంది. ఈ దరిమిలా అత్యంత చిరు వ్యాపారమైన ఉదయం ఆరు గంటల నుంచి 10 గంటల్లోపు జరిగే పల్లె ప్రాంతాల కూరగాయల వ్యాపారంలో సైతం ఆన్లైన్ చెల్లింపులు ఫోన్ పే గూగుల్ పే విధానం అవగతం కావడం గమనార్హం ఈ మేరకు "ప్రజా జ్యోతి" కి ఆదివారం ఉదయం కూరగాయ మార్కెట్లో గ్రామీణ రైతు కుటుంబ మహిళలు పండించిన పంటలైన టమాట, బెండకాయ, దొండకాయ, బీరకాయ బీట్రూట్ లతో పాటు వివిధ కూరగాయలు ఆకుకూరల్లో మెంతి కొత్తిమీర తాత్కాలిక దుకాణ సముదాయాల్లో సైతం రోడ్లపై వరుస క్రమంలో ఫోన్ పేల ట్యాగులు పెట్టుకోవడం ఆశ్చర్యం కలిగించింది. అయితే ప్రతి ఒక్కరూ మార్కెట్లో వ్యాపారాన్ని కొనసాగిస్తున్న క్రమంలో చిరు కూరగాయల వ్యాపారులకు సైతం ఫోన్ పే గూగుల్ పే వల్ల కొనుగోలు స్తంభించడంతో మహిళలు సైతం ఫోన్ పే లా సౌకర్యాలను తమకు లేదా పక్క వాళ్ళతో కల్పించుకొని ఇలా మార్కెట్లో వ్యాపారాలు చేస్తున్నారు

### చిరు వ్యాపారులకు అన్యాయం చేయద్దు

అయితే దీంట్లో సైతం కొందరు చిరు కూరగాయలతో పాటు వివిధ వ్యాపారాల్లో కొనుగోలు చేసుకుని ఫోన్ పే గూగుల్ పే చేస్తున్నట్లు మోసాలు కూడా కలుగుతున్నాయని చిరు వ్యాపారులు" ప్రజా జ్యోతితో"ఆవేదన వ్యక్తం చేశారు రెక్క కాడితే గాని బొక్కదని రైతులు పండించిన కూరగాయల్ని మార్కెట్లో వికరిస్తున్న తరుణంలో గత్యంతరం లేక ఫోన్ పే గూగుల్ పేలు ఉపయోగిస్తున్న అమాయకులకు అన్యాయం చేయడం భావ్యం కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు బడబడ వ్యాపార సంస్థల్లో ఫిక్స్ రేటు తాము చెప్పినంత మేరకే డబ్బులు చెల్లించి కొనుగోలు చేస్తున్న వాళ్ల,అమాయక చిరు కూరగాయల లాండ్రీ,పాన్ షాపుల వ్యక్తులను మోసం చేస్తున్న సంఘటనను వ్యక్తిగతంగా మానవతా దృక్పథంతో స్వయంగా కష్టం పనిచేస్తున్న వాళ్లకు మోసం చేయడం భావ్యం కాదు దీన్ని ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన వ్యక్తిగత బాధ్యత ఎంతైనా ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నగదు చెల్లింపులకు బదులుగా ఈజీగా సౌకర్యాలు కల్పిస్తున్న ఫోన్ పే గూగుల్ పేను మోసం చేసి ఇతరులను ఇబ్బంది పెట్టకుండా బాధ్యత యుతంగా మెలగాల్సిన అవసరం ఎంతైనా ప్రతి ఒక్క (వ్యక్తిపై) ప్రజానీకం పై ఉందని గమనించాలని చిరు వ్యాపారాలు కోరుతున్నారు.



# హిమగిరులలో బోలా శివయ్య

**విస్మయానికి గురిచేస్తున్న అద్భుత కట్టడం**

**కేదార్ నాథ్ అంటేనే ఓ మార్మిక స్థలి**

**నిర్మల్, డిసెంబర్ 28 (ప్రజాజ్యోతి):** కేదార్‌నాథ్ అంటేనే చుట్టూ కొండలు కాళ్ళు, చేతులు గడ్డ కట్టే చలి అలాంటి ప్రదేశంలో ఈ గుడి నిర్మాణం.హిందువుల ముఖ్య పుణ్యక్షేత్రాలలో ఒకటి. ఇది భారతదేశంలోని ఉత్తరా ఖండ్ లోని రుద్రప్రయాగ జిల్లా లోని ఒక నగర పంచాయితీ. కేదార్‌నాథ్ సముద్రమట్టానికి 3584 మీటర్ల ఎత్తులో ఉంది. మందాకినీ నది పైభాగంలో మంచు కప్పిన కొండల మధ్య ఉంది. హిందువుల పవిత్ర ఆలయమైన కేదార్‌నాథ్ శివాలయం ఉన్న పుణ్య క్షేత్రం. శివభక్తుల ముఖ్య పుణ్యక్షేత్రం కేదార్‌నాథ్.ఈ గుడిలో ఆ నిర్మాణంలో, ఆ సన్నిధిలో మనకు అర్థం కాని మిస్టరీ ఏదో దాగి ఉంది అది ఏందో తెలుసుకుందాము.భారతీయ వాస్తు పరిజ్ఞానం మన గుళ్ల నిర్మాణంలో ఉంది. వందలేళ్లు అలా చెక్కుచెదరకుండా ఉన్న బృహదాలయాలు ఎన్నో ఎన్నెన్నో ప్రత్యేకించి కేదారనాథ్ ఎవరు నిర్మించారనే వివరాలే సరిగ్గా తెలియవు. 8వ శతాబ్దం అంటుంటారు అంటే ఈ గుడి వయస్సు 1200 ఏళ్లు దాటి చెక్కుచెదరకుండా నిలిచిన మన ఓల్డ్ ఆర్కిటెక్చర్ నాలెడ్జికి శిఖరమెత్తు ప్రతీక అసలు ఆ గుడి నిర్మాణస్థలమే ఓ మిస్టరీ.దాన్ని ఎందుకు ఎంచుకున్నారు అప్పటి నిర్మాణ స్థపతులు అనేది మిస్టరీ. ఈరోజుకూ అది గుడి నిర్మాణానికి ప్రతికూలమైనదే. ఒకవైపు 22,000 అడుగుల ఎత్తులో కేదార్‌నాథ్ కొండ, మరోవైపు 21,600 అడుగుల ఎత్తులో కరచ్‌కుండ్, మూడో వైపు 22,700 అడుగుల ఎత్తులో భరత్‌కుండ్ ఉన్నాయి. ఈ మూడు పర్వతాల గుండా ప్రవహించే ఐదు నదులు మందాకిని, మధుగంగ, చిర్గంగ, సరస్వతి, స్వరందరి. చలికాలంలో విపరీతమైన మంచు కురిసే చోటు వర్షాకాలంలో నీరు అతి వేగంతో ప్రవహించే ప్రదేశం అది ప్రవాహ స్థలి. ఈరోజుకూ మనం అక్కడికి వాహనాల్లో వెళ్లలేం మరి అంతటి ప్రతికూల పరిస్థితుల్లో ఎలా కట్టారు.కేదారనాథ్ దేవాలయంలోని రాళ్లపై లిగ్నోమాటిక్ డేటింగ్ పరీక్షను నిర్వహించినప్పుడు దానిలో 14వ శతాబ్దం నుంచి 17వ శతాబ్దం మధ్యకాలం వరకు ఆలయం పూర్తిగా మంచుతో కప్పబడి ఉందని పరీక్షల్లో తేలిందట ఐనా సరే గుడి చెక్కుచెదరలేదు. 2013లో కేదారనాథ్‌ను తాకిన విపత్కర వరద చూశాం కదా సగటుకంటే 375 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది.చాలా మంది మరణించారు పలు పరిసర గ్రామాలు దెబ్బతిన్నాయి.మన ఎయిర్‌ఫోర్స్ దాదాపు లక్ష మందిని రక్షించింది. అంతా అతలాకుతలం ఆ వరదలు తగ్గిన తరువాత చూస్తే 1200 సంవత్సరాల తరువాత, ఆ ప్రాంతం లోనికి బయటి నుండి



తరలించబడిన ప్రతిదీ తుడుచుకుపెట్టుకు పోయింది.ఒక్క నిర్మాణం కూడా నిలబడలేదు కానీ ఈ ఆలయం మాత్రం ఓ స్థిరశిఖరంలా నిలబడే ఉంది.అంత దృఢమైన కట్టడం మన వాస్తు జ్ఞానం.కేదార్‌నాథ్ ఆలయాన్ని ఉత్తర- దక్షిణగా నిర్మించారు.దేశంలోని దాదాపు అన్ని దేవాలయాలు తూర్పు- పశ్చిమ దిశలో ఉంటాయంటారు అన్ని గుళ్లలాగే దీన్నీ నిర్మించి ఉంటే ఇలా ఉండేది కాదేమో. అందరికీ ఆశ్చర్యం ఏమిటంటే గుడి నిర్మాణానికి ఉపయోగించిన రాయి అక్కడ లభ్యమయ్యేరకం కాదు ఎక్కడి నుంచో తెచ్చారు అక్కడికి ఎలా తెచ్చారు, ఎలా పేర్చారు అనూహ్యం. సిమెంట్ అప్పటికి లేదు సరే, కానీ అనేక గుళ్లకు వాడిన పద్ధతి గాకుండా ఆష్లర్ పద్ధతి వాడినట్టు చెబుతారు. పుష్కరం క్రితం వరదల్లో ఓ మహత్తు తెలిసిందే కదా ఓ పెద్ద బండరాయి (భీమశిల) ప్రవాహంలో కొట్టుకొచ్చి, సరిగ్గా గుడి వెనుక ఆగిపోయి, వరద ప్రవాహం గుడికి తగలకుండా అడ్డుపడింది. తనను తాకి వరద ఇరువైపులా చీలి, గుడికి ఏ నష్టం రాకుండా కాపాడింది అందుకే అనేది, కేదారనాథ్‌లో ఏదో ఉంది మనకు అంతుపట్టనిది మనం నమ్మనిది ఆదియే కేదార్ నాథ్ ఆలయం.



## ఆదిలాబాద్ డిఎస్పీ కార్యాలయం తనిఖీ చేసిన ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి):** వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదిలాబాద్ డిఎస్పీ కార్యాలయాన్ని పరిశీలించా రు. స్టేషన్లో ఉన్న రికార్డులను పూర్తిగా పరిశీలించి కేసుల స్థితిగతులను తెలుసుకున్నారు. మొదటగా ఆదిలాబాద్ డిఎ స్పి ఎల్ జీవన్ రెడ్డి పుష్పగుచ్ఛ అందజేసి జిల్లా ఎస్పీని సాద రంగా ఆహ్వానించారు. పోలీసు సిబ్బంది ఏర్పాటుచేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి జిల్లా ఎస్పీ కార్యాలయ పరిసరాల ను పరిశీలించారు. ఈ సంవ త్సరం సబ్ డివిజనల్ పరిధిలో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ లు బి సునీల్ కుమార్, కె నాగ రాజు, కర్ర స్వామి, కార్యాలయ సిబ్బంది జైపాల్, రవి, గణేష్ సిబ్బంది పాల్గొ న్నారు.

## ఇచ్చోడ లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**ఇచ్చోడ, డిసెంబర్ 28, (ప్రజా జ్యోతి) :** ఇచ్చోడ మండలం కేంద్రం లో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లోని కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారత దేశానికి స్వాతం త్రం తెచ్చిన పార్టీ అని, స్వా తంత్రం వచ్చిన తర్వాత భా రత దేశ అభివృద్ధి లో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన తెలిపారు,ఈ కార్యక్ర మం లో అయన తో పాటు కాంగ్రెస్, ఇచ్చోడ మండల అ ధ్యక్షులు కళ్లెం నారాయణ రె డ్డి, సర్పంచులు మిత్రం దేవరా వు, షేక్ యూసుఫ్, కాల రవి, నర్సడే గణపతి, ఏఎంసి వైస్ చైర్మన్ శేష రావు, బోథ్ నియో జకవర్గ మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ముస్తఫా, ఉప సర్పంచ్ అజీమ్ సుల్తాన్, ఉప సర్పంచ్ పంజాబ్ రావు, ఉప సర్పంచ్ విష్ణు, ఆత్మ చైర్మన్ గౌస్, ఇ చ్చోడ మండల్ మైనార్టీ చైర్మన్ షేక్ రషీద్, ఇచ్చోడ మండల్ ఎస్సీ సెల్ చైర్మన్ గోవర్ధన్, ఏఎంసీ డైరెక్టర్ దూదిరాం మాజీ ఉపసర్పంచ్ షేక్ మహబూబ్ గారు మాజీ ఏఎంసి డైరెక్టర్ కదం శివాజీ గారు మాజీ షఫీ అహ్మద్ గారు సర్పంచ్ షేక్ షబ్బీర్ గారు సీనియర్ నాయకులు మునేశ్వర్ కోటేష్ గారు మధుకర్ గారు మజీద్ ఖాన్ గారు షేక్ సాదిక్ గారు నడికుంట ఆశన్న గారు వెంకట్ రెడ్డి గారు లక్ష్మణ్ గారు బొజ్జ రవి గారు షేక్ వహీద్ గారు కదం శివా గారు మేస్రం రెడ్డి గారు షేక్ ఖాయం పాల్గొన్నా రు.



## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి వెయ్యి కోట్లు కేటాయించాలి

సమర్పించారు.ఎన్నారై శాఖకు ప్రత్యేక మంత్రి నియమించడంతో పాటు, సమగ్ర ఎన్నారై పాలసీతో గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరాయి. విదేశాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నివారించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, సింగపూర్, మలేషియా వంటి దేశాల్లో మృతి చెందిన వారికీ ఇదే ప్రయోజనం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశాయి.గల్ఫ్ కార్మికుల పిల్లల విద్య, మానసిక%-%సామాజిక సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించాయి. అలాగే సీఎం ప్రవాసీ ప్రజావాణిను బలోపేతం చేయడం, ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, నైపుణ్య శిక్షణ, పునరావాసం, అక్రమ రిక్రూట్మెంట్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాయి. ప్రతి సంవత్సరం ప్రవాసి తెలంగాణ దివస్ నిర్వహించాలని, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రిగా సేవలందించిన పి. శివ శంకర్ జన్మదినం ఆగస్టు 10న దీనిని అధికారికంగా జరపాలని కోరారు. అలాగే ప్రవాసుల కోసం పీవీ ప్రవాసీ భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ప్రవాసి బీమా యోజన విస్తరణ, హైదరాబాద్ లో సౌదీ, కువైట్ కాన్సులేట్ల ఏర్పాటు, వలస కార్మికుల హక్కులను కాపాడేలా కొత్త చట్టంలో మార్పులు చేయాలని కూడా కోరినట్లు సంఘాలు తెలిపాయి.గల్ఫ్ సంఘాల ప్రతినిధుల బృందంలో మంద భీంరెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, తోట ధర్మేంద్ర, రత్నగిరి వంశీ గౌడ్, వి. వసంత్ రెడ్డి, గజ్జెల అశోక్, చిట్ల మధు, తోట రమేష్, గొల్లపెల్లి సత్యం, బుర్ర తిరుపతి, రేణుక సయోల, మోత్కూరి నవీన్ గౌడ్, కొక్కుల నవీన్ నేత, సయ్యద్ మహబూబ్ ఉన్నారు.